వరుసగా మూడో రోజు వర్షం..

అన్ని మండలాల్లో దంచికొట్టిన వాన.. శాయంపేటలో 8 సె.మీ. నమోదు

హనుమకొండ సబర్బన్/హనుమకొండ, జూలై 22 : జిల్లాలో వరుసగా మూడో రోజు వర్షం కురిసింది. ఆదివారం ఉదయం నుంచి సోమవారం ఉదయం వరకు దంచికొట్టింది. 5.3 సెంటీమీటర్ల సరాసరి వర్షపాతం నమోదైంది. శాయంపేట మండలంలో అత్యధికంగా 8.2 సెంటీమీటర్ల వర్షం కురువగా, పరకాలలో 7.8, కమలాపూర్‌లో 7.3, భీమదేవరపల్లిలో 5.0, వేలేరులో 3.5, ఎల్కతుర్తిలో 5.9, హసన్‌పర్తిలో 5.4, ధర్మసాగర్‌లో 4.3, కాజీపేటలో 4.2, హనుమకొండలో 3.5, దామెరలో 5.4, ఆత్మకూరులో 5.2, నడికూడలో 6.4 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. అత్యల్పంగా ఐనవోలు మండలంలో 2.2 సెంటీమీటర్ల వర్షం పడింది. దీంతో రైతులు ఉత్సాహంగా పొలాలు దుక్కి దున్ని నాట్లు వేసే పనుల్లో నిమగ్నమయ్యారు.

న్యూ లయోలా హైస్కూల్‌లో హరితహారం

మొక్కలు నాటుతున్న క్రాంతికుమార్, విద్యార్థులు

హనుమకొండ చౌరస్తా, జూలై 22 : హనుమకొండ కుమార్‌పల్లిలోని న్యూ లయోలా హైస్కూల్ ఆవరణలో విద్యార్థులతో కలిసి కరస్పాండెంట్ తాడిశెట్టి క్రాంతి కుమార్, ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, ఉపాధ్యాయులు మొక్కలు నాటారు. అనంతరం ర్యాలీ నిర్వహించి చెట్ల విశిష్టత గురించి వివరించారు. స్వచ్ఛమైన గాలి పీల్చుకుంటే ఆయుష్షు పెరుగుతుందని క్రాంతికుమార్ అన్నారు.

కేయూ ఇంజినీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా మహేందర్ బాధ్యతల స్వీకరణ

హనుమకొండ చౌరస్తా, జూలై 22 : కాకతీయ యూనివర్సిటీ కోఎడ్యుకేషన్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌గా విశాల్ మహేందర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. కాలేజీ అసిస్టెంట్ రిజిస్ట్రార్ నేతాజీ ఆధ్వర్యంలో ఉద్యోగులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. బొల్లెపాక ప్రభాకర్, సదాశివుడు, సంగాల ఎఫ్రామ్‌రాజ్, ఆనంద్, శోభారాణి, మంద శ్యామ్, పున్నంచందర్, గౌతమి పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎంపీ వినోద్‌కుమార్ జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఎల్కతుర్తి, జులై 22 : మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పిట్టల మహేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ కూడలిలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్, మాజీ ఎంపీపీ మేకల స్వప్న, నాయకులు మునిగడప శేషగిరి, తంగెడ నగేశ్, ఎల్తూరి స్వామి, పోరెడ్డి రవీందర్‌రెడ్డి, తంగెడ మహేందర్ పాల్గొన్నారు.

జీఎంహెచ్ ఆర్ఎంవోగా అంబరీష్ బాధ్యతల స్వీకరణ

మరో ఇద్దరు సీనియర్ డాక్టర్లు, ఏవో, సీనియర్ అసిస్టెంట్ల బదిలీ

బాధ్యతలు స్వీకరిస్తున్న అంబరీష్

హనుమకొండ చౌరస్తా, జూలై 22 : హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి దవాఖాన(జీఎంహెచ్) ఆర్ఎంవోగా అంబాల అంబరీష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మహబూబాబాద్ డిప్యూటీ డీఎంహెచ్‌వోగా పనిచేస్తున్న అంబరీష్ బదిలీపై ఇక్కడికి వచ్చారు. అలాగే, ఏవో సుశీల హైదరాబాద్‌లోని ఫీవర్ హాస్పిటల్‌కు, మరో ఇద్దరు సీనియర్ అసిస్టెంట్లు రాజు, ఉమామణి మహబూబాబాద్‌లోని పీహెచ్‌సీ కేంద్రాలకు బదిలీ అయ్యారు. ఇద్దరు సీనియర్ గైనకాలజిస్ట్‌లు రమాచ సరళాదేవి నర్సంపేట మెడికల్ కాలేజీ, ఉషారాణి ములుగు మెడికల్ కాలేజీకి బదిలీ అయ్యారు. కాగా, ఆర్ఎంవో అంబరీష్ వచ్చే ఏడాది ఉద్యోగ విరమణ పొందుతుండగా మహబూబాబాద్ నుంచి వచ్చి ఇక్కడ విధులు నిర్వర్తించాల్సి ఉంది. ఇప్పటికే జీఎంహెచ్‌లో హైదరాబాద్ నుంచి వచ్చే వైద్యులు డుమ్మా కొడుతున్నారని, వైద్యులు హాజరు వేసుకుని వెళ్లి ప్రైవేట్ దవాఖానలకే పరిమితమవుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింటు అగు అకొజు బ్రహ్మచారి, తండ్రి: కృష్ణమూర్తి, వయస్సు: 54 సం॥లు, వృత్తి: గోల్డ్ స్మిత్, నివాసం: ఇ.నెం. 19-12-27/5, కాశికుంట, వరంగల్ గారి ప్రకారం వివరించు విషయం ఏమనగా, నా క్లయింటు తన భార్య అగు అకొజు నాగమణి ద్వారా గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ నెం. 534/2011 స.రి.కా. వరంగల్ (ఫోర్ట్) ద్వారా సంక్రమించిన ఆస్తి ఒరిజినల్ డాక్యుమెంట్స్ 01-02-2023 రోజున కాశికుంట నుండి ఖిలా వరంగల్ పెట్రోల్‌పంప్‌కు నా యొక్క TVS విక్టర్‌పై వెళ్ళి వస్తుండగా పోయినవి. సదరు డాక్యుమెంట్‌ను నా క్లయింటు ఎక్కడ తనఖా పెట్టలేదని, ఎవరికి ఇవ్వలేదని ధృవీకరించగా నన్ను ఒరిజినల్ డాక్యుమెంట్ నెం. 534/2011 స.రి.కా. వరంగల్ (ఫోర్టు) పోయినందున పత్రికా ప్రకటన ఇవ్వమని కోరగా ఈ ప్రకటన ఇస్తున్నాను.
షెడ్యూలు ఆస్తి: వరంగల్ జిల్లా మరియు పట్టణంలో కాశికుంట ప్రాంతంలోని RCC ఇల్లు నెం. 19-12-27/5, విస్తీర్ణం: 191.00 చ.గ.లు, ప్లింత్ ఏరియా 736 చ.ఫీట్లు గల దానికి హద్దులు తూర్పు: 12 ఫీట్ల రోడ్డు, పడమర: రోడ్, ఉత్తరం: నాగమణి మరియు శశికళ గారి ఇల్లు, దక్షిణం: ఇతరుల ఇల్లు.
తేది: 22-07-2024, వరంగల్.
ఇట్లు: **జి. వెంకటరత్నం,** M.A., LL.B
న్యాయవాది-నోటరీ
ఇ.నె. 11-26-1, కొత్తవాడ, వరంగల్.
సెల్: 9848621251

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా వరంగల్ జిల్లా, నల్లబెల్లి మండలం, ఆసరవెల్లి గ్రామ కాపురస్తులగు శ్రీమతి అజ్మీర సరోజ, భర్త: బద్రూ, నివాసం: గ్రామము: ఆసరవెల్లి, మండలం నల్లబెల్లి, జిల్లా: వరంగల్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నర్సంపేట బ్రాంచి వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిష్టర్ గిఫ్ట్ దస్తావేజు నెం. 3316/2024, తేది: 25-05-2024, సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిష్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికైని ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (5) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపెనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.
షెడ్యూలు ఆస్తి: వరంగల్ జిల్లా, నల్లబెల్లి మండలం, ఆసరవెల్లి గ్రామ పంచాయితి పరిధిలోని వార్డు నెం. 3, ఇంటి నెం. 1-78, విస్తీర్ణం: 242 చ.గ.లు సమము 202.34 చ.మీ.లు, ప్లింత్ ఏరియా 722.12 చ.ఫీ. గల దానికి హద్దులు: ఉత్తరం: భూక్య సరోజన గారి ఇల్లు & ఖాళీ స్థలం, దక్షిణం: భూక్య యాకు గారి ఇల్లు & ఖాళీ స్థలం, తూర్పు: 12 వెడల్పు గల రోడ్ & అజ్మీర బద్రు గారి ఖాళీ స్థలం, పడమర: భూక్య హాలీమ్ గారి ఇల్లు & ఖాళీ స్థలం.
తేది: 22-07-2024,
ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్,
మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- వర్ష ప్రభావిత ప్రాంతాలను పర్యవేక్షించాలి
- నష్టం జరుగకుండా చర్యలు తీసుకోవాలి
- టెలీ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ప్రావీణ్య

పరకాల : చలివాగు బ్రిడ్జి మరమ్మతులను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ, జూలై 22 : జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అలాగే వర్ష ప్రభావిత ప్రాంతాలను పర్యవేక్షిస్తూ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ నుంచి టెలికాన్ఫరెన్స్ ద్వారా వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భారీ వర్షాలతో చెరువులు, కుంటలు నిండాయని, ఆయకట్టు కింద పొలాలకు నష్టం వాటిల్లకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. చెరువు కట్టలు తెగే అవకాశమున్న ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతీయ రహదారులు, వంతెనలకు ఎక్కడైనా మరమ్మతులు ఉంటే వెంటనే చేపట్టాలని ఎన్‌హెచ్ అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ ఎప్పటికప్పుడు జరగాలని డీపీవో లక్ష్మీ రమాకాంత్‌ను ఆదేశించారు. శిథిలావస్థకు చేరిన ఇళ్లల్లో ఎవరూ ఉండకూడదని, వారిని సురక్షిత ప్రాంతాలు, వారి బంధువుల ఇళ్లకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్యారోగ్యశాఖ అధికారులు, సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో ఇంటింటికి తిరిగి సర్వే చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాంబశివరావును కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు.

ఇబ్బందులు కలుగకుండా చూడాలి..

పరకాల : ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా బిడ్జి మరమ్మతులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. ఇటీవలి వర్షాలకు పట్టణ శివారులోని చలివాగు బ్రిడ్జి సైడ్‌బర్మ్, నడికూడ మండలం కంఠాత్మకూర్ బ్రిడ్జిపై వేసిన తాత్కిలిక రోడ్డు కొట్టుకుపోయి రాకపోకలు నిలిచాయి. ఈ నేపథ్యంలో కలెక్టర్ చలివాగు బ్రిడ్జి మరమ్మతులు, కంఠాత్మకూర్ వంతెన నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా మూడు రోజులుగా కురిసిన వర్షాలతో చెరువులు నిండి మత్తళ్లు పడ్డాయని, కొన్ని చోట్ల రోడ్లు తెగాయన్నారు. వెంటనే మరమ్మతులు పూర్తి చేయాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ ఈఈ సురేశ్ బాబు, ఆర్డీవో నారాయణ, మున్సిపల్ కమిషనర్ నర్సింహ పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

మేయర్ గుండు సుధారాణి

భద్రకాళీ మత్తడి ప్రాంతాన్ని పరిశీలిస్తున్న మేయర్, కమిషనర్

వరంగల్, జూలై 22 : వర్షాకాలం నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని మేయర్ గుండు సుధారాణి ఆదేశించారు. సోమవారం కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడేతో కలిసి ఆమె నాలా, ముంపు ప్రాంతాలతో పాటు భద్రకాళీ మత్తడి ప్రాంతాలను పరిశీలించారు. 12 మోరీలు, పోతన నగర్ నాలా, పెద్దమ్మగడ్డ, చిన్నవడ్డే పల్లి చెరువును పరిశీలించిన తర్వాత ఆమె మాట్లాడుతూ ఎన్ఎన్‌నగర్, భట్టుపల్లి నుంచి వచ్చే వరద నీరు బొంది వాగు మీదుగా భద్రకాళీ చెరువులో కలుస్తాయని, నాలాల విస్తీర్ణం తక్కువగా ఉన్నందున వరద సంతోషి మాతా నగర్, ఎన్‌టీఆర్ కాలనీను ముంచెత్తుతోందన్నారు. ఆయా కాలనీలు ముంపునకు గురికాకుండా కచ్చా కాల్వలు తవ్వాలని ఆదేశించారు. పెద్దమ్మగడ్డ నాలా వంకరగా ఉన్నదని సరిచేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, కృష్ణారావు, సీఎంహెచ్‌వో రాజేశ్, సిటీ ప్లానర్ వెంకన్న, డీఎఫ్‌వో శంకరలింగం, ఈఈలు రాజ య్య, శ్రీనివాస్, డీఈలు రవికుమార్, రవికిరణ్, రంగారావు, ఏఈలు హరికుమార్, కార్తీక్, సతీశ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సంపత్‌రెడ్డి పాల్గొన్నారు.

కలెక్టరేట్ గ్రీవెన్స్‌కు 142 వినతులు

హనుమకొండ : కలెక్టరేట్‌లో జరిగిన గ్రీవెన్స్‌లో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, డీఆర్‌వో గణేశ్ విజ్ఞప్తులు స్వీకరించారు. విజ్ఞప్తులను వెంటనే పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. వివిధ సమస్యలపై 142 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. తహసీల్దార్ కార్యాలయాలకు సంబంధించి 51 దరఖాస్తులు, జీడబ్ల్యూఎంసీవి 27, కలెక్టరేట్‌లోని వివిధ సెక్షన్లకు సంబంధించి 9, ఎంపీడీఓ ఆఫీసులు 9, పరకాల ఆర్‌డీవో 6, ఎంజీఎ 4, డీఈవో 4, డీఎంహెచ్‌వో 3, జిల్లా పంచాయతీ ఆఫీసు 3, మిగిలినవి ఇతర శాఖలకు సంబంధించిన దరఖాస్తులున్నాయి. కార్యక్రమంలో హనుమకొండ ఆర్‌డీవో వెంకటేశ్ పాల్గొన్నారు. కాగా, జిల్లా రిజిస్ట్రార్ హరికోట్ల రవిపై వస్తున్న అవినీతి ఆరోపణలు, అక్రమ సంపాదనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ విద్యార్థి, యువజన సంఘాల బాధ్యులు ఫిర్యాదు చేశారు. ఆఫీసులో అందుబాటులో ఉండడం లేదని, ప్రజల సమస్యలపై స్పందించడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. డీఎంఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు దూడపాక నరేశ్, టీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కన్నం సునీల్, బీఎస్ఎఫ్ రాష్ట్ర కో ఆర్డినేటర్ కాడపాక రాజేందర్ పాల్గొన్నారు.

సొసైటీని ప్రారంభిస్తున్న డాక్టర్ కూరపాటి రమేశ్, ఏఎస్ఐ సభ్యులు

హెర్నియా సొసైటీ ఆఫ్ తెలంగాణ ఆవిర్భావం

హనుమకొండ చౌరస్తా, జూలై 22 : వరంగల్ కేఎంసీ ఎన్ఆర్ఐ హాల్‌లో హెర్నియా సర్జన్స్ సమావేశంలో హెర్నియా సొసైటీ ఆఫ్ తెలంగాణ ఆవిర్భావం ఘనంగా నిర్వహించారు. కమిటీ చైర్మన్‌గా డాక్టర్ కూరపాటి రమేశ్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ సర్జన్స్ ఆఫ్ ఇండియా(ఏఎస్ఐ) తెలంగాణ స్టేట్ సెక్రటరీ డాక్టర్ ఉమాకాంత్‌గౌడ్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆధునిక ల్యాప్రోస్కోపీ సేవలు అందించడానికి డాక్టర్ కూరపాటి రమేశ్, ఇతర సభ్యులు బాధ్యత వహించాలని, పలు జిల్లాలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఎస్ఐ మాజీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సురేశ్ చంద్రహరి, డీఎంఈ ప్రెసిడెంట్ డాక్టర్ ఏవై చారి, ప్రొఫెసర్ అశోక్‌రెడ్డి, ఏఎస్ఐ తెలంగాణ మాజీ ప్రెసిడెంట్ డాక్టర్ అప్పాల సుధాకర్, ఏఎస్ఐ వరంగల్ సభ్యులు పాల్గొన్నారు.

చలివాగు కాంట్రాక్టర్‌ను మార్చండి

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే గండ్ర

శాయంపేట, జూలై 22 : చలివాగు ప్రాజెక్టు అభివృద్ధి పనులు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల సకాలంలో జరగలేదని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పుడు వానలు పడుతున్నందున ఏమీ చేయలేమని, మళ్లీ అక్టోబర్ వరకు కాంట్రాక్టర్‌ను మార్చి మరొకరితో పనులు జరిపించాలని అధికారులకు సూచించారు. సోమవారం చలివాగు ప్రాజెక్టు నుంచి వానకాలం సాగుకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు సకాలంలో నాట్లు వేసుకోవాలన్నారు. ప్రాజెక్టు నీటిని పొదుపుగా వాడాలని, అధికారులు బాధ్యత తీసుకుని రైతులకు సహకరించాలన్నారు. గత యాసంగిలో కాంట్రాక్ట్ పనులు పూర్తి కావాలని తైబందీ ఇవ్వలేదని, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల పనులు పూర్తి కాలేదన్నారు. సిమెంట్ లైనింగ్ పనులు చెన్నాపూర్ వరకే పూర్తయ్యాయన్నారు. కార్యక్రమంలో ఐబీ డీఈ గిరిధర్, ఏఈ అమృత్, నాయకులు పోలెపల్లి శ్రీనివాస్‌రెడ్డి, చల్లా చక్రపాణి, దూదిపాల బుచ్చిరెడ్డి, చిందం రవి పాల్గొన్నారు.

పెద్దమ్మగడ్డ పాఠశాలలో మౌలిక వసతులు

పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

హనుమకొండ చౌరస్తా, జూలై 22 : పెద్దమ్మగడ్డ ప్రభుత్వ పాలెం పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ (ఎస్‌డీఎఫ్) నిధులు మంజూరు చేస్తామని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మేయర్ గుండు సుధారాణితో కలిసి 4వ డివిజన్‌లోని లోటస్‌కాలనీ, అక్షర కాలనీ, జ్యోతిబసు నగర్ కాలనీ, పెద్దమ్మగడ్డ ప్రభుత్వ పాఠశాల సమీపంలోని నాలా, భద్రకాళీ బండ్‌పై గతంలో కట్ట తెగిన ప్రాంతంతో పాటు మత్తడిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దమ్మగడ్డ పాఠశాలకు నిధులు అవసరమైతే కలెక్టర్‌ను కోరతామని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి-సురేందర్, డీఈ రవికుమార్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మహ్మద్ అజీజ్‌ఖాన్, మాజీ కార్పొరేటర్ బోడ డిన్న ఉన్నారు.

సమగ్రశిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల వినతి

పాఠశాల విద్యాశాఖలోని సమగ్రశిక్ష కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డికి సంఘం జిల్లా అధ్యక్షుడు మొగిలిచర్ల శ్రీనివాస్, వరంగల్ జిల్లా కార్యదర్శి తండ రమేశ్ వినతి పత్రం సమర్పించారు. ఉద్యోగులు స్వాతి, రఘు, శ్యాం, షఫీ, రాంప్రసాద్, ప్రవీణ్, సుమలత, స్వాతి, రేణుక, మున్ని, మంజుల, సుధ, సంపత్, యాదగిరి, ఆనందం ఉన్నారు.

బ్రెయిన్ స్ట్రోక్ బాలుడికి ఆర్థికసాయం

ఆర్థికసాయం చేస్తున్న నాయకులు

వరంగల్, జూలై 22 : బ్రెయిన్ స్ట్రోక్‌తో బాధపడుతున్న బాలుడికి పద్మశాలీ ఉద్యోగుల సంఘం ఆర్థికసాయం చేసింది. శివనగర్ ప్రాంతానికి చెందిన మడత ప్రవీణ్ ఏడేళ్ల కుమారుడు యతిన్‌తేజ్ ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్‌కు గురయ్యాడు. వైద్య ఖర్చులు భరించలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారు. విషయం తెలుసుకున్న పద్మశాలీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఈగ వెంకటేశ్వర్లు, కార్యదర్శి తిరందాస్ యాదగిరి భూపాలపల్లి, వరంగల్ పద్మశాలీ ఉద్యోగుల సంఘం సభ్యుల నుంచి సేకరించిన రూ.1.70లక్షలను బాలుడి చికిత్స నిమిత్తం తల్లిదండ్రులకు అందజేశారు.

సమీక్షలో మాట్లాడుతున్న సీపీ అంబర్‌కిశోర్‌ఝా

గంజాయిని ఉక్కుపాదంతో అణిచివేద్దాం : సీపీ

సుబేదారి, జూలై 22 : వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో గంజాయి విక్రయాలు, సేవించడాన్ని ఉక్కుపాదంతో అణచివేయాలని సీపీ అంబర్ కిశోర్ ఝా పోలీసులను ఆదేశించారు. కమిషనరేట్‌లో సోమవారం సీపీ ఆరు నెలల నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. పెండింగ్ కేసులు, పురోగతి, నిందితుల అరెస్టు వివరాలను అడిగి తెలుసుకున్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. టెక్నాలజీని వినియోగించుకుని కేసులను వారం రోజుల్లోపే దర్యాప్తు పూర్తి చేసి బాధితులను న్యాయం చేయాలన్నారు. రౌడీషీటర్లతో కఠినంగా వ్యవహరించాలని సూచించారు. సమావేశంలో డీసీపీలు షేక్ సలీమా, రాజమహేంద్రనాయక్, అదనపు డీసీపీ రవి, సంజీవ్, సురేశ్‌కుమార్ పాల్గొన్నారు.

గంజాయి విక్రయదారుడి అరెస్టు

కాజీపేట, జూలై 22 : కాజీపేటలో గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. కాజీపేట సీఐ సుధాకర్ రెడ్డి కథనం ప్రకారం.. రైల్వే జంక్షన్ పార్కు ఏరియాలో ఎస్సై నవీన్‌కుమార్ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఓ వ్యక్తి పోలీసులను చూసి పారిపోతుండగా పట్టుకున్నారు. అతడి వద్ద 500 గ్రాముల గంజాయి లభించింది. అతడిని వెంకటాద్రినగర్‌కు చెందిన ఆన్‌లైన్ ఫుడ్‌డెలివరీ బాయ్ వేల్పుల శ్యామ్(22)గా గుర్తించారు. జామా మసీద్ ఏరియాకు చెందిన టిక్కి, సోను వైజాగ్ నుంచి గంజాయిని తెప్పించి విక్రయిస్తారని, రెండు రోజుల క్రితం ఆ ఇద్దరి నుంచి తాను 500 గ్రాముల గంజాయిని కొనుగోలు చేసినట్లు ఒప్పుకున్నాడు. గంజాయి విలువ రూ.12,500 ఉంటుందని సీఐ వివరించారు. టిక్కి, సోను పరారీలో ఉన్నారని, శ్యామ్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని తెలిపారు.

బైక్ అదుపు తప్పి సెక్యూరిటీ గార్డు మృతి

రమేశ్(ఫైల్)

భీమదేవరపల్లి, జూలై 22 : సిద్దిపేట-హనుమకొండ రహదారిపై కొత్తపల్లి సమీపంలో సోమవారం బైక్ అదుపుతప్పి చల్లూరి రమేశ్(52) మృతిచెందాడు. మండలంలోని గట్లనర్సింగాపూర్ గ్రామానికి చెందిన చల్లూరి రమేశ్ ఎస్ఆర్ యూనివర్సిటీలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. తిరిగి ఇంటికి వస్తుండగా ఇందిరానగర్ దాటిన తర్వాత టీస్టాల్ సమీపంలో బైక్ అదుపుతప్పి కిందపడటంతో అక్కడికక్కడే మృతిచెందాడు. భార్య వసంత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయిబాబు తెలిపారు.

పేకాట శిబిరంపై దాడి

హసన్‌పర్తి, జూలై 22 : పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేశారు. సీఐ సురేశ్ కథనం ప్రకారం.. వంగపహాడ్‌లో బలబోయిన మల్లయ్య ఇంట్లో పేకాడుతున్నారనే సమాచారం మేరకు ఎస్సై దేవేందర్, సిబ్బంది క్రాంతి, మధు, వివేకానంద, రాజశేఖర్‌తో సోమవారం దాడి చేశారు. ముసుగు రమేశ్, గొర్రె వెంకటేశ్, బొల్లబోయిన మల్లయ్య, గుర్రపు రవీందర్, కోరు కుమారస్వామి, గోనె కేశవ్, బైరగాని రమేశ్, వేముల రాజును అదుపులోకి తీసుకున్నారు. మరో వ్యక్తి రాజశేఖర్ పారిపోయినట్లు తెలిపారు. వారి నుంచి రూ.11,680, పేక ముక్కలు, 9 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ముగ్గురు ఏటీఎం దొంగల అరెస్టు

సుబేదారి, జూలై 22 : ముగ్గురు ఏటీఎం దొంగలను పోలీసులు అరెస్టు చేశారు. ఏసీపీ దేవేందర్ రెడ్డి సోమవారం వివరాలు వెల్లడించారు. ఉత్తరప్రదేశ్ ఫతేపూర్‌కు చెందిన శుభంకు తన ప్రియురాలు ప్రియాంక ద్వారా శివవీర్ సింగ్, అనిఫ్‌సింగ్, సత్యవీర్ పరిచయమయ్యారు. వారంతా ముఠాగా ఏర్పడి బట్టల షాపులో పనిచేస్తూ జల్సాలకు అలవాటు పడ్డారు. గత ఏడాదిగా ఏపీ, మహారాష్ట్రలో చాలా చోట్ల ఏటీఎం దొంగతనాలకు పాల్పడ్డారు. నయీంనగర్ కెనరా బ్యాంకు ఏటీఎంలో వెయ్యి, సర్క్యూట్ గెస్ట్‌హౌస్ రోడ్డులోని ఏటీఎంలో రూ.2వేలు, లోకల్‌డిపో రోడ్డులోని ఏటీఎంలో రూ.6500, ఎంజీఎం ఎస్‌బీహెచ్ ఏటీఎంలో రూ.10 వేలు చోరీ చేశారు. సోమవారం హనుమకొండలో ఏటీఎం వద్ద అనుమానాస్పదంగా కనిపించిన శుభం, శివవీర్ సింగ్, అనిఫ్‌సింగ్‌ను పోలీసులు అరెస్టు చేసి, రూ.6వేలు స్వాధీనం చేసుకున్నారు.

బల్దియా గ్రీవెన్స్‌కు వినతుల వెల్లువ

- కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ల వినతి
- అర్జీలు స్వీకరించిన గ్రేటర్ కమిషనర్

కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న బాధితులు

వరంగల్, జూలై 22 : బల్దియా గ్రీవెన్స్‌కు వినతులు వెల్లువెత్తాయి. గ్రీవెన్స్‌లో పలుమార్లు వినతులు అందజేసినా సమస్యలు పరిష్కారం కావడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయి. భద్రకాళీ బండ్ సమీపంలోని ప్రాంతాన్ని రెసిడెన్షియల్ జోన్‌గా మార్చాలని భద్రకాళీ బండ్ ఏరియా అభివృద్ధి సమితి ప్